# 102

**II**

**Total No. of Questions – 16**
**Total No. of Printed Pages - 4**

Regd. No. | | | | | | | | | | |

## Part - II
## TELUGU, Paper – I
### (Second Language)

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

గమనిక : ప్రశ్నపత్రం ప్రకారం సమాధానాలు వరుస క్రమంలో వ్రాయాలి.

**I.** క్రింది పద్యాలలో ఒక దానికి పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం వ్రాయండి. $1 \times 6 = 6$

(1) జనులు నుతింపగా - - - - - - - - నీకు నర్హమే.

(2) ఇట నస్పృశ్యత - - - - - - - గారాడెడిన్.

**II.** క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. $1 \times 6 = 6$

(1) తిన్నడు శివుణ్ణి తన ఊరికి రమ్మని పిలిచిన విధానాన్ని వ్రాయండి.

(2) వేములపల్లి శ్రీకృష్ణ ఏ విధంగా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలపాలన్నాడు ?

**III.** క్రింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. $1 \times 6 = 6$

(1) హాస్యం యొక్క లక్షణాలను తెలపండి.

(2) యార్లగడ్డ తెలియజేసిన ఏవేని నాలుగు ముఖ్యమైన పదాలను వివరించండి.

**IV.** క్రింది ప్రశ్నలలో రెండింటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి. $2 \times 4 = 8$

(1) 'అంపకం' ఆధారంగా తండ్రి కూతుళ్ళ అనుబంధాన్ని వివరించండి.

(2) 'ఊతకర్ర' కథ ఆధారంగా వృద్ధాప్యంలో ఎదురయ్యే కష్టాలను వివరించండి.

(3) 'సౌందర్యం' కథ ద్వారా మనుషుల స్వభావాలను వివరించండి.

(4) 'దహేజ్' కథా సారాంశాన్ని వ్రాయండి.

V. క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. $2 \times 3 = 6$

(1) వత్స ! భూలోకమును నిట్టివారు గలరె.

(2) కూడు నీళ్ళే సుట్టంబులు వెచ్చిపెట్టెదరు.

(3) అధికార ముద్రికలంతరించె.

(4) ధీరమాతల జన్మ భూమేరా !

VI. క్రింది పద్య భాగం ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. $2 \times 3 = 6$

(1) పార్థుని మరణ కారణాలేవి ?

(2) తిన్నడు తెలిపిన పండ్ల రకాలను పేర్కొనండి.

(3) శ్మశానంలోని అభేద భావాన్ని తెలపండి.

(4) ఐకమత్యాన్ని ఏ విధంగా సాధించాలని వేములపల్లి కోరాడు ?

VII. క్రింది గద్యభాగం ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. $2 \times 3 = 6$

(1) అసహజత్వం వల్ల కలిగే హాస్యాన్ని గురించి తెలపండి.

(2) కందుకూరి సంస్కరణలను పేర్కొనండి.

(3) 'కలవారి కోడలు కలికి కామాక్షి' లోని అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని తెలియజేయండి.

(4) 'మాట తీరు' అంటే ఏమిటో వివరించండి.

VIII. క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి.
(పాఠ్యాంశ కవులు/రచయితలు) $2 \times 3 = 6$

(1) గుఱ్ఱం జాషువా రచనలను పేర్కొనండి.

(2) వేములపల్లి శ్రీకృష్ణ సాహిత్య, రాజకీయ జీవితాన్ని సంగ్రహంగా తెల్పండి.

(3) మల్లాది సుబ్బమ్మ సామాజిక సేవను వివరించండి.

(4) యస్వీ భుజంగరాయ శర్మ జీవిత విశేషాలను తెల్పండి.

IX. క్రింది వానిలో ఒక దానికి లేఖ వ్రాయండి. $1 \times 5 = 5$

(1) బదిలీ పత్రం (టి.సి) గురించి విజ్ఞప్తి చేస్తూ కళాశాల ప్రధానాచార్యులు గారికి లేఖ వ్రాయండి.

(2) మీ విద్యాభ్యాసాన్ని గురించి తెలియజేస్తూ స్నేహితునికి లేఖ వ్రాయండి.

**X.** క్రింది పదాలలో నాల్గింటిని విడదీసి, సంధి పేరు, సూత్రము వ్రాయండి. **4 × 3 = 12**

(1) రూపాతిశయము (2) తూలినయట్లు (3) వేడుకెల్ల (4) ఆత్మైక

(5) పేరెన్నిక (6) ముడివోయిన (7) గతమెంతొ (8) తోడఁబుట్టిన

**XI.** క్రింది పదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లు తెలపండి. **4 × 2 = 8**

(1) ధైర్యలత (2) అసత్యము (3) మృగశ్రేణి (4) తల్లిదండ్రులు

(5) కమ్మని కలము (6) నల్దిక్కులు (7) కార్య శూరులు (8) తుంగభద్రా నది

**XII.** క్రింది పదాలలో ఐదింటికి పద దోషాలను సవరించి సరైన రూపాలు వ్రాయండి. **5 × 1 = 5**

(1) బాష (2) సివుడు (3) ద్రుశ్యం (4) భాధ

(5) యెలుక (6) ఇనాయక (7) ఉచ్చారణ (8) వుడుత

(9) వ్రబందం (10) క్రుష్ణుడు

**XIII.** క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగు లోనికి అనువదించండి. **5 × 1 = 5**

(1) Health is wealth.
(2) Ramayana was written by Valmiki.
(3) The Peacock is our National Bird.
(4) Amaravathi is the capital of Andhra Pradesh.
(5) All that glitters is not gold.

**XIV.** క్రింది గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానమిమ్ము. **5 × 1 = 5**

ప్రాణాలను కాపాడేందుకు లేదా పరిశోధనల నిమిత్తం ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి శరీర భాగాలను అమరుస్తారు. బ్రతికి ఉన్న వారి నుంచి కొన్ని శరీర భాగాలను తీయడం ఒక పద్ధతి. చనిపోయిన వారి నుంచి కొన్ని శరీర భాగాలను వెలికితీసి మరొకరికి అమర్చడం ఇంకో పద్ధతి. అవయవదాన ప్రక్రియ కుటుంబ సభ్యుల ఆమోదంతో పూర్తి పారదర్శకంగా జరుగుతుంది. ప్రపంచంలో తొలిసారిగా 1954 లో అవయవదానం చేసిన దాత 'రోనాల్డ్ లీ హెరిక్'. అతివృద్ధ అవయవదాతగా స్కాట్లాండ్ దేశానికి చెందిన 107 సంవత్సరాల మహిళ తన కంటిలోని కార్నియాను దానం చేయడం ద్వారా చరిత్రలో నిలిచారు. అవయవ దానాన్ని వ్యాపారంగా నిర్వహించడం చట్ట ప్రకారం నేరం. ఆగష్టు 13వ తేదీని అవయవదాన దినోత్సవంగా ప్రకటించి, ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రశ్నలు :

(1) ప్రపంచంలో తొలి అవయవదాత ఎవరు ?

(2) అవయవ దానానికి ఎవరి అనుమతి తప్పనిసరి ?

(3) అతివృద్ధ అవయువదాత ఏ దేశానికి చెందినవారు ? వారి వయస్సు ఎంత ?

(4) అవయవ దానాన్ని ఏ విధంగా నిర్వహించరాదు.

(5) ఏ రోజును అవయవదాన దినంగా ప్రకటించారు ?

**XV.** క్రింది ప్రశ్నలలో ఐదింటికి ఏక పద/ఏక వాక్య సమాధానాలు వ్రాయండి.

(పద్య భాగం) **5 × 1 = 5**

(1) తిక్కన తన భారతాన్ని ఎవరికి అంకితమిచ్చాడు ?

(2) పాంచాల రాజకుమార్తె ఎవరు ?

(3) ఈశ్వరుని మూడవ కంటికి దగ్ధమయినది ఎవరు ?

(4) 'కాళము' అంటే అర్థమేమి ?

(5) 'నిటాలేక్షణుడు' ఎవరు ?

(6) జాషువా జన్మ స్థలమేది ?

(7) విశాలాంధ్ర ఉద్యమానికి గొప్ప స్ఫూర్తి నిచ్చిన గేయం ఏది ?

(8) 'చేయెత్తి జై కొట్టు తెలుగోడా !' గేయం ఏ చిత్రంలో ఉంది ?

**XVI.** క్రింది ప్రశ్నలలో ఐదింటికి ఏక పద/ఏక వాక్య సమాధానాలు వ్రాయండి.

(గద్య భాగం) **5 × 1 = 5**

(1) 'హాసము' అనగా ఏమిటి ?

(2) నారదుని వీణ పేరు ఏమిటి ?

(3) కందుకూరి స్థాపించిన ఒక పత్రిక పేరు తెల్పండి.

(4) కందుకూరి వితంతు వివాహ సంఘాన్ని రాజమండ్రిలో ఎప్పుడు స్థాపించారు ?

(5) కామాక్షి బావగారు చదువుతున్న గ్రంథం ఏమిటి ?

(6) దేశ కవితకు ఒరవడి దిద్దింది ఎవరు ?

(7) చేమకూర వేంకట కవి రచించిన కావ్యం ఏది ?

(8) మొత్తం లోకాలు ఎన్ని ?